తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08 | గురువారం
28 మార్చి 2024



Follow :



## ఆర్ఆర్ గెలుపు కోసం..

# సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర యత్నం..!

### స్థానిక నేతలతో సమావేశాలు అనంతరం ప్రత్యేక భేటీలు

### ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నేతలకూ సీఎం దిశానిర్దేశం

**చేవెళ్ళ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి గెలుపు కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి తన సిట్టింగ్ స్థానం మల్కాజిగిరి చాలా సవాల్ గా మారిన నేపథ్యంలో చేవెళ్ళపై మరింత దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తుంది. తాజా రాజకీయ సమీకరణాలన్నింటిలో ఈ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎలాగైనా ఎగరేయాలని స్థానిక నేతలతో ఎప్పటికప్పుడు సమాలోచనలు, నియోజకవర్గాలవారీగా మంతనాలు జరుపుతున్నారు.**

హైదరాబాద్ బ్యూరో/చేవెళ్ల (జనంసాక్షి)

చేవెళ్ళ లోక్‌సభ స్థానంపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. తాను ఈ నియోజకవర్గానికి తాను ఇంఛార్జీగా ఉంటడంతో ఎట్టి పరిస్థితుల్లో మళ్లీ ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగరేయాలని వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలతో సీఎం సమావేశమై చర్చించారు. హస్తం అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారానికి సిద్ధం కావాలని దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ స్థానంలో బీఆర్ఎస్ నుంచి కాసాని, బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేస్తుండటంతో గట్టి పోటీ ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నాయి. దాదాపు 29 లక్షల మంది ఓటర్లున్న ఇక్కడ గత ఎన్నికల్లో ఎంపీగా రేవంత్‌రెడ్డి గెలిచిన విషయం విదితమే. ప్రస్తుతం అది సీఎం సొంత జిల్లా కావడంతో అత్యంత ప్రాధాన్యతగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఇటీవలే స్థానిక నేతలు, నాయకులతో సమావేశమైన ఆయన ఎన్నికల్లో గెలుపొందే వ్యూహాలను వారికి వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు చోటుచేసుకోవద్దని, పక్కా ప్రణాళికలు వేసుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

**గ్రేటర్ స్థానాల్లో ఆసక్తికరంగా చేవేళ్ళ**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అసెంబ్లీ స్థానాలు దక్కించుకోని కాంగ్రెస్ పార్టీ ఈ పరిధిలో ఎలాగైనా పట్టు సాధించాలనుకుంటోంది. గతంలో కార్పొరేషన్ ఎన్నికల్లోనూ మణికొండకు మాత్రమే పరిమితం అయింది. అయితే, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మహానగరం పరిధిలో పాగా వేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం యోచిస్తోంది. అందుకే బీఆర్ ఎస్ బలమైన నేతగా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న నాయకుడిగా రంజిత్ రెడ్డికి పేరు ఉండటంతో ఆయన్ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నారు. తెలంగాణ పార్టీ ఇన్‌చార్జి దీపదాస్ మున్షీ, సీఎం రేవంత్‌తో కలిసి అదే దిశగా ప్రణాళికలు రచిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్, మల్కాజిగిరి, హైదరాబాద్, చేవేళ్ళ ఉండగా హైదరాబాద్ ఎలాగూ ఎంఐఎం పరిధిలోనే ఉంటుంది. ఇక సికింద్రాబాద్, మల్కాజిగిరి స్థానాల్లో బీజేపీ కొంచం మెరుగ్గా ఉండే అవకాశం ఉంటుంది. అయితే, చేవేళ్ళ మాత్రం కొంచం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి కష్టతరంగా మారింది. ఈ స్థానంలో కాంగ్రెస్ చాలా బలంగా ఉండటం బలమైన నేతగా పేరున్న రంజిత్ రెడ్డి ని పార్టీలోకి తీసుకోవడం బీఆర్ ఎస్, బీజేపీలకు తీవ్ర ఇబ్బందికర వాతావరణం ఎదురైంది. ఈ చేవేళ్ళలో అయినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని సీఎం రేవంత్ ప్రత్యేకంగా దృష్టి సారించారని తెలిసింది. దీంతో చేవేళ్ళ నియోజకవర్గ రాజకీయ పరిణామాలు సర్వత్రా ఆసక్తికరంగా మారాయని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

**ప్రజా సంక్షేమం కోసమే పార్టీ మార్పు : రంజిత్ రెడ్డి, చేవేళ్ళ ఎంపీ**

ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ఉండటం నా పాలసీ. ఐదేళ్ల జనం మధ్యే ఉన్నా. వారి అభివృద్ధి కోసమే పని చేశా. సాంకేతిక కారణాలతో పలు అభివృద్ధి పనులు అపరిష్కృతంగా మిగిలిపోయాయి. వాటికి శాశ్వత పరిష్కారం చూపించాలని భావించా. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం. లోక్ సభ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం కల్పనే లక్ష్యంగా పార్టీ మారా.



# యూనివర్సిటీ భూములను కాపాడుకుంటాం

## అరెస్టులకు భయపడం : ఏబీవీపీ జిల్లా నాయకులు

**శంషాబాద్, మార్చి 27 ( జనంసాక్షి )** యూనివర్సిటీ భూములలో శంకుస్థాపనను అడ్డుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం బయపడి ముందస్తు అరెస్టును ఏబీవీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించడానికి భూమి పూజ ను వ్యతిరేకిస్తూ బుధవారం ఏబీవీపీ నాయకులు పిలుపుమేరకు రాష్ట్ర నలుమూలల నుంచ యూనివర్సిటీ భూములను కాపాడాలంటూ విద్యార్థులకు న్యాయం జరగాలని పోరాడితే ముందస్తుగా ఉదయం అరెస్టు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్ లో ఉంచడాని ఏబీవీపీ నాయకులు ఖండించారు. విద్యార్థులకు ఉపయోగపడే భూములను హైకోర్టుకు కేటాయించడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ముందస్తు అరెస్టులు మారడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం



చేశారు. యూనివర్సిటీ విద్యాలయాల విద్యార్థులపై శ్రద్ధ ఎంతా ఉందనేది తెలంగాణ విద్యార్థులకు అర్థమవుతుందాని శంషాబాద్ జిల్లా కన్వీనర్ మహేష్ మండిపడ్డారు. ముందస్తు అరెస్టు భాగంగా కో కన్వీనర్ ప్రదీప్ ను ముందస్తు అరెస్టు చేసి ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. శంషాబాద్ జిల్లా కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం నాశనానికి కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేయబోతుందన్నారు. హైకోర్టు నూతన భవనానికి కేటాయించినటువంటి యూనివర్సిటీ భూమి బయోడైవర్సిటీ పార్కుకు సంబంధించినదని ,వందల రకాల జంతు మరియు పక్షి జాతులు,ఔషధ వృక్ష జాతులు ,కొన్ని లక్షల వృక్ష సంపద కలిగి ఉండి విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడుతూ రైతన్నలకు చేయూతగా ఉన్నటువంటి ప్రదేశాన్ని చరిచి వేయడం సరికాదన్నారు. విద్యార్థులకే కాదు రైతన్నలకు కూడా అన్యాయం చేస్తున్నట్టె, 55 జీవోని వెనకకు తీసుకొని హైకోర్టు నూతన భవనా వేరొక చోట భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు.

# తాగునీటి తిప్పల్లేకుండా చూడాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



కొడంగల్ మార్చి27(జనం సాక్షి):ప్రజలు త్రాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.బుధవారం కొడంగల్ నియోజకవర్గం పరిధిలో త్రాగునీటి సరఫరా పై మిషన్ భగీరథ అధికారులతో కడ ప్రత్యేక అధికారి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాగునీటి సరఫరా పై, బోర్ వెల్స్, చేతి పంపులపై సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. బోర్ వెల్స్, చేతి పంపులు పనిచేయనట్లయితే శనివారం లోపు మరమ్మత్తుల పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ నీరు అనివార్య కారణాలవల్ల నిలిచిపోయినట్లయితే ప్రత్యామ్నాయంగా నీటిని సమృద్ధిగా అందించే విధంగా కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ, పంచాయత్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆంజనేయులు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాబు శ్రీనివాసు, నాగేశ్వరరావు, తహసీల్దార్ విజయ్ కుమార్,మిషన్ భగీరథ ఏఈలు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## డిజిటల్ లావాదేవీలు, యోనో యాప్‌లపై ఖాతాదారులకు అవగాహన

కాప్రా, మార్చి 27 (జనంసాక్షి) : ఏటీఎం డెబిట్ కార్డు లేకుండానే ఆర్థికపరమైన లావాదేవీల నిర్వహణ, ఖాతాదారులు అవగాహనను కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈసీఐఎల్ ఎస్బిఐ ఛీఫ్ మేనేజర్ కె.రాంబాబు పేర్కొన్నారు. బుధవారం ఈసీఐఎల్లోని బ్యాంకు శాఖలో మార్చి 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు 'యోనోయాప్ బిజినెస్' పై నిర్వహిస్తున్న అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఛీఫ్ మేనేజర్ మాట్లాడుతూ.. ఆధునిక ప్రపంచంలో డిజిటల్ లావాదేవీల నిర్వహణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనుమానాలు, నిర్వహణ అంశాలపై ఖాతాదారులకు బ్యాంకు శాఖలకు వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరంలో 510 మంది ఖాతాదారులక యోనో యాప్ ను ఇన్స్టాల్ చేసి శిక్ష నిచ్చినట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఎస్ బీఐ యోనో యాప్ ద్వారా ఏటీయం డేబిట్ కార్డులు లేకుండా చరవాణిలోనే సులువుగా అన్ని రకాల ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ బ్యాంకింగ్ నిర్వహణ అంశాలపై నిపుణులు ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీబీఎం రేణుక, డిజిటల్ బ్యాంకింగ్ ఇంఛార్జీ బండా నాగేందరావాసుకి, నాగార్జున, అర్చన, లక్ష్మీప్రసన్న, కిషోర్, సాయికృష్ణ, పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే శామీర్‌పేట సహకార సంఘం లక్ష్యం

**సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి**

**41వ సర్వసభ్య సమావేశంలో సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్ రెడ్డి**




శామీర్‌పేట (జనంసాక్షి) : రైతుల శ్రేయస్సే వ్యవసాయదారుల సేవా సహ కార సంఘ లక్ష్యమని సొసైటీ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి అన్నారు. బుధ వారం మండల కేంద్రం శామీర్‌పేటలోని వ్యవసాయదారుల సేవా సహకార సంఘం 41వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతులకు మరింత అధునాతన రకమైన పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చి రైతుల ఇబ్బందులను తీరుస్తామని తెలిపారు. గడిచిన రోజులలో రైతుల కోసం గోదాములను నిర్మించుకోవడం, రైతులు పండించిన వరి ధాన్యంను ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించి, రైతులకు దళారుల చేత నష్టం కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు సుమారుగా 2 కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేయడం జరిగిందని, వాటితో రైతులు పండ్లు, పూల తోటలను, ఆకుకూర తోటలను వేసి రైతులు అధిక దిగుబడిని సాధిస్తున్నారని తెలిపారు. రైతులకు ఈ సంవత్సరం క్రాప్ లోన్ మార్చ్ 31వ తేదీ వరకు గడువు తేదీ ఉందని, ఎంత మంది రైతులు క్రాప్ లోను కొరకు దరఖాస్తు చేసుకుంటే అంత మందికి లోన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 14 సహకార సంఘాలు ఉంటే అందులో శామీర్‌పేట సహకార సంఘం ఆదర్శంగా ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రైతులు పండించిన పంటకు ఎరువులు పిచికారి చేసేందుకు డ్రోన్ ద్వారా పంట పొలాలకు ఏ విధంగా పిచికారి చేయాలో శామీర్‌పేట, బొమ్మ రాసిపేట్, మూడుచింతలపల్లి గ్రామాలలో డెమో ద్వారా రైతులకు చూపించడం జరిగిందన్నారు. డ్రోన్ ద్వారా ఒక ఎకరానికి కేవలం 600 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందని రైతులకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో నాలుగు సొసైటీలకు మాత్రమే అందుబాటులో ఉన్న అనారోగ్యంతో ఉన్న రైతుకు మందులను అందించేందుకు శామీర్‌పేట సొసైటీ ఉండడం ఎంతో సంతోషకరం అని తెలిపారు. కేవలం 365 రూపాయలు చెల్లిస్తే ఒక రైతుకు వారి కుటుంబ సభ్యులైన నలుగురికి సంవత్సరంకు 10 రకాల మందులను తక్కువ ధరకే అందజేస్తున్నారని అన్నారు. అలియాబాద్, మూడు చింతలపల్లి గ్రామాలలోని రైతులు ఎరువుల కొరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి తక్కువ ధరలో సొసైటీ తరపున త్వరలోనే మందుల దుకాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో నరసింహులు, ఉద్యోగులు రవీందర్ ,విజయ్ కుమార్, హరీష్, ప్రకాష్, భూషణం, సొసైటీ పాలకవర్గం ఉపాధ్యక్షులు మ్యాకల ఐలయ్య యాదవ్, వంగ భూమి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, వంగ దీప, విష్ణు, బాబు సింగ్, నాయక్, నర్సింలు, సుదర్శన్, చంద్రకళ, రైతులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మల్కాజిగిరి,మార్చి27(జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.మౌలాలి డివిజన్ పరిధిలోని స్వాగత్ బ్యాంకెట్ హాల్ లో యునైటెడ్ కాలానిస్ కల్చరల్ అస్సోసియేషన్ అధ్వర్యంలో వివిధ కాలని అస్సోసియేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి తో కలిసి మైనంపల్లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్,వంశీ మోహన్, లోహిత్ రెడ్డి,శ్రీనివాస్, సత్యనారాయణ, దశరద్ రెడ్డి, వెంకటేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్,సతీష్ కుమార్,మదర్ బాయ్, సంతోష్ రాందాస్,బి కే శ్రీనివాస్,మంద భాస్కర్,సందీప్ గౌడ్,ఎల్లమ్,ఫారుక్,తదితరులు పాల్గొన్నారు.



## మణికొండ పురపాలకను సందర్శించిన అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

రాజేంద్రనగర్, మార్చి 27 (జనం సాక్షి) : బుధవారం మణికొండ పురపాలక సంఘ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ లో జరగాల్సిన అభివృద్ధి పనులు, మంచినీటి సమస్యలపై అధికారులతో చర్చించారు. పలు సమస్యలపై కమిషనర్ డీ ప్రదీప్ కుమార్ వివరణ ఇచ్చారు. అంతకుముందు అదనపు కలెక్టర్కు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో నాగులమ్మ టెంపుల్ వద్ద ఉన్న వాటర్ టాంకర్ ఫీలింగ్ స్టేషన్ ని సందర్శించి మంచినీటి సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ , డిఇ దివ్య జ్యోతి, జి.ఎం రవీందర్ రెడ్డి, డిజియం శ్రీనారాయణ, మేనేజర్ స్ఫూర్తి రెడ్డి , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాసనమండలి పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



కొడంగల్ మార్చి27(జనం సాక్షి) : కొడంగల్ పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల కోసం ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ నెం.2ను జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ వాణీ ప్రసాద్ మేడం ఆకస్మిక తనిఖీ చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సహకరించాలని సూచించారు.కార్యక్రమములో తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ విజయకుమార్,ఎంపిడివో ఉషశ్రీ మేడం పాల్గొన్నారు.




## ఈటలకు పద్మశాలీల సంపూర్ణ మద్దతు

కాప్రా, మార్చి 27 (జనంసాక్షి) : అఖిల భారత యునైటెడ్ పద్మ శాలి సంఘం అధ్యక్షుడు మైదం బాబూరావు అధ్యక్షతన బుధవారం కాప్రా మార్కండేయ నగర్ లోని పద్మశాలి సంఘం భవనంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు సంపూర్ణ మద్దతుగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తో కలిసి అతిథులుగా హాజరయ్యారు. గడిచిన 10 సంవత్సరాల లో మోదీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలిపేందుకు ఆయన చేస్తున్న పనులను కొని ఆడారు. మల్కాజిగిరి పార్లమెంటు లో ఉన్న 2.50 లక్షల పద్మ శాలీలు నరేంద్ర మోదీ, ఈటెల రాజేందర్ లకు ముక్త కంఠంతో పద్మశాలీయులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి ఎలిగేటి గోపి, సంఘం సభ్యులు వనమాలి శంకర్, కంది శ్రీ రాములు, బొమ్మ రఘురామ్, పట్టాభి, బింగి సత్యనారాయణ, లక్ష్మణ్, ప్రవళిక, పాల్గొన్నారు.

## యాచారంలో సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మార్చ్ 27(జనంసాక్షి) : యాచారం మండల కేంద్రం లో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను బుధవారం బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎస్సి మోర్చా అధ్యక్షుడు కొప్పు బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో మండల కేంద్రం లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులో కి రావడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ కొంగర గణేష్, ముత్యాల నవీన్,పాల్గొన్నారు

# అర్హత లేకున్నా అడ్డగోలు వైద్యం.. నిబంధనలు బేఖాతర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 27 (జనంసాక్షి) :** అర్హత లేకున్నా వైద్యం చేస్తూరోగుల ప్రాణాలతో చేలగాటమాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునంద స్వామి హెచ్చరించారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్సి చేసిన నిబంధనాల ఆధారంగా బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్యఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్.నారాయణరావు, ప్రోగ్రామ్ అధికారిణి గీత ప్రసాద్ ఆధ్వర్యంలో పాలీ క్లినిక్ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఉప్పల్ లోని మణికంఠ హెల్త్ కేర్, పాలీ క్లినిక్, చిలకనగర్ లోని శ్రీరాజు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ లల్లో దొరికిన వైద్య పరికరాల ఆధారంగా (సర్జికల్ కుట్టు సూదులు, సర్జికల్ కత్తెరలు, అన్ని పరిమాణాల మెడికల్ కట్టింగ్ షియర్స్, ఈఎన్ టి ప్రొసీడ్యూరల్ మెటీరియల్స్, ఎపిడ్యూరల్ స్టెరాయిడ్ ఇంజెక్షన్‌లు, బి – టైప్ (10 లీటర్లు) ఆక్సిజన్ సిలిండర్, సర్జికల్ పిన్స్ డిస్టాప్లర్ వంటివి) యాజమాన్యం అర్హత కలిగిన వైద్యులు సిబ్బంది లేకుండా, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, ఆసుపత్రిని నడుపుతోంది అన్ని, అమాయక ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతుందన్నారు. చట్టవిరుద్ధంగా అర్హత కలిగిన వైద్యులచే నమోదు లేకుండా, చిన్న శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నాయి, అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి, ప్రచారం చేసుకుంటున్నారని కూడా గమనించి, డీఎంహెచ్ఓ బృందం, పోలీసు, రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో ప్రజారోగ్యానికి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పై క్లినిక్లను సీజ్ చేసి, యాక్ట్ 2010 (కేంద్ర చట్టం 23 of 2010) రూల్స్ 2022 నోటీసు జారీ చేశామని, జిల్లా లో నిబంధనలు ఉల్లంఘించిన ఏ ఆసుపత్రిగా కఠిన చర్యలు ఉంటాయని డిఎంహెచ్ ఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ వైద్య అధికారి డాక్టర్ సౌందర్యలత, డెమో అంజన్న, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

**అనుమతులు లేని ఆసుపత్రులపై డిఎంహెచ్ఓ కొరడా**



## ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

**తలకొండపల్లి మార్చి27(జనంసాక్షి):** విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదులలోని నిర్ణయించబడుతుందని గిరిజన ఐక్యవేదిక మండల సమన్వయకర్త కొర్ర కృష్ణ అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని హర్యనాయక్ గ్రామపంచాయతీలోని లక్ష్మీ తాండకు చెందిన ప్రాథమిక పాఠశాలలో సరైన ఫర్నిచర్ లేక పాఠశాల రికార్డులను భద్రపరచడానికి ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని గిరిజన ఐక్యవేదిక సమన్వయకర్త కొర్ర కృష్ణ,తన సొంత నిధులు వెచ్చించి బుధవారం ప్రధానోపాధ్యాయులు స్వామి,తో కలిసి ప్రాథమిక పాఠశాలకు బీరువా అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిరుపేదల విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తారని వారికి కావలసిన సరైన వసతులు కల్పించడానికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని చెప్పారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులు రిజిస్టర్లు తదితర వస్తువులు భద్రపరచుకోవడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి కోరిక మేరకు బీరువా అందజేసినట్లు కుర్ర కృష్ణ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎం శంకర్,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులున్నారు.





## ఓబిసి సామాజిక సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**అల్వాల్, మార్చి 27 (జనంసాక్షి) :**

మచ్చ బొల్లారం డివిజన్ లో ఓబిసి సామాజిక సమావేశం కి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఇంచార్జ్ రాజే శ్యామ్ తెలంగాణ రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ హాజరై మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన ముద్ర లోన్స్ గురించి వివరించారు. 18 రకాల చేతివృత్తులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విశ్వకర్మ యోజన కింద ఓబి సి కి చెందిన వివిధ రకాల చేతివృత్తులకు కేంద్ర ప్రభుత్వం బాసటగా ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దానికి తగ్గట్టు బ్యాంకుల నుండి లోన్స్ తీసుకుని అభివృద్ధి పడేలా వ్యాపార అభివృద్ధిలో మూడు నెలల పాటు ట్రైనింగ్ ఉంటుందని ట్రైనింగ్ సమయంలో రోజుకు 500 రూపాయలు ఇచ్చుకుంటూ తర్వాత స్టైపండు కూడా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వాహకురాలు మొయి సుజాత,జిల్లా ఓబీసీ అధ్యక్షుడు మంగేష్, నందనం దివాకర్,తాళ్ల వినయ్ శంకర్, సీనియర్ నాయకులు మల్లికార్జున గౌడ్, దండుగుల వెంకటేష్, బైరి శంకర్,సుధా, పద్మిని, సుజాత, పాల్గొన్నారు.



## రేషన్ కిట్లు పంపిణీ పేదలకు ఎంతో ఉపయోగం

### ఏఎస్‌జిఎంకె ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ ముజీఫ్ ఖాన్

**వికారాబాద్ రూరల్ మార్చి 27 (జనం సాక్షి) :** పవిత్ర రంజాన్ మాసం నీ దృష్టిలో ఉంచుకొని నిరుపేదలందరికీ రేషన్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని ఏ.ఎస్.జి.ఎం.కే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ ముజీబ్ ఖాన్ పేర్కొన్నారు బుధవారం తాండూర్ వికారాబాద్ ప్రాంతాల్లోని వివిధ గ్రామాల్లో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 200 రేషన్ కిట్లు మరియు రాంజాన్ తోఫా లు పంపిణీ చేశారు పాత తాండూర్ తొర్మామిడి లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ఈ యొక్క కిట్లు పంపిణీ చేశారు పవిత్ర రంజాన్ మాసంలో మా కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఎ.ఎస్.జి. ఏం.కే ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కిట్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉంది అని విద్యార్థులు సంబర పడ్డారు మరియు పాఠశాల యాజమాన్యం కూడా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రధాన కార్యదర్శి కలీం మోహిఉద్దిన్ ముసైబ్ మాట్లాడుతూ మా సంస్థ చైర్మన్ మొహమ్మద్ ముజీబ్ ఖాన్ ప్రధాన లక్ష్యం నిరుపేద కుటుంబలలో వెలుగులు నింపడమేనని దానికోసం ఎల్లపుడూ ప్రజా సేవలో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతి నిధులు షేక్ జిలానీ, అబ్దుల్ ఖైసర్, మొహమ్మద్ జహీర్ పాషా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో చల్లా ప్రభాకర్



**కాప్రా, మార్చి 27 (జనంసాక్షి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల బుధవారం షామీర్పేటలోని రాజేందర్ నియోజకవర్గ బిజెపి ముఖ్య నాయకులతో శామీర్ పేట లోని ప్రకృతి వీణ కన్వెన్షన్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ ఇంచార్జ్, మేడ్చల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈటల రాజేందర్ విజయం కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు.

## ఆదిత్య నగర్ శ్రీ సాయి గణేష్ దేవాలయం పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వరకపూడి శంకుస్థాపన



**శేరిలింగంపల్లి, మార్చి 27 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ ఆదిత్య నగర్ పరిధి శ్రీ సాయి గణేష్ దేవాలయ పునర్ నిర్మాణ పనులకు చేతి లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బుధవారం శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన తనయుడిగా, సమస్త లోకాలకు ఆదిదేవుడుగా ఆరాధింపబడుతున్న శ్రీ మహాగణపతికి సంబంధించి మాదాపూర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని శ్రీ సాయి గణేష్ దేవాలయం పునర్నిర్మాణాన్ని చేపట్టడానికి పూనుకోవడం ఎంతో శుభసూచకమన్నారు. సమస్త గణాలకు అధిపతి అయిన ఆ దేవదేవుడు, మహాదేవుడైన శివుడికి ఈ ఆలయ పునర్నిర్మాణం ఇష్టమైన కార్యక్రమమని, అందువల్ల ఆ మహా శివుడి ఆశీస్సులు, ఆది దేవుని కృపా కటాక్షములు మాదాపూర్ డివిజన్ తద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గంపై ప్రసరింపజేసి ప్రజల సంక్షేమాన్ని, నియోజకవర్గ అభివృద్ధిని, భక్తి భావాన్ని వరాలుగా ప్రసాదిస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక చింతల ద్వారా భక్తి భావం... తగనుగుణంగా సత్ప్రవర్తన, మంచి ఆలోచన ధోరణి పెరిగి సామాజిక ఎదుగుదల సమగ్రంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆదిత్య నగర్ బస్తి అధ్యక్షులు ఖాసీమ్, పార్టీ నాయకులు మియాన్ పటేల్, కాజా, ఆలయ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఏడుకొండలు, రామచంద్ర మూర్తి, నాగార్జున, విజయ్, నాని, స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్, మార్చి 27 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి గోపాల్ ముదిరాజ్ అన్నారు. బుధవారం నాడు. సీఎం క్యాంప్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు మధు యాష్కిగౌడ్ ఆధ్వర్యంలో గోపాల్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బో కే అందజేసి శాలువా కప్ సన్మానించారు.. ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.

## డాక్టర్ రంజిత్‌రెడ్డిని కలిసిన నాయకులు



**మహేశ్వరం, మార్చి 27 (జనం సాక్షి) :** చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి సన్మానించినది మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం ఎంబీసీ మాజీ ప్రెసిడెంట్ వజ్రోజూ రవీంద్ర చారి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ నెంబర్ జటావత్ రవి నాయక్ గండికోట అంజయ్య,నాని పాండు కోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గోవాలో ఎమ్మెల్యే సోదరుని జన్మదిన వేడుకలు



**బషీరాబాద్,మార్చి 27 (జనం సాక్షి) :** గోవాలో హెూలీ సంబరాలు చేసుకోవటానికి వెళ్లిన బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని సత్యనారాయణ రెడ్డికి గోవాలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోరం అధ్యక్షులు వడ్డే శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ నరేష్ చావన్,మాజీ ఉపసర్పంచ్ ధన్ సింగ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు గౌడ్,పవన్ ఠాకూర్,కడమంచి వీరేశం,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైని సన్మానించిన ఎస్సీ పరిరక్షణ సమితి

**తలకొండపల్లి మార్చి27(జనంసాక్షి) :** ఇటీవల కాలంలో కడ్తాల్ మండలానికి నూతనంగా ఎస్సై పదవి బాధ్యతలు చేపట్టిన శివశంకర్ వరప్రసాద్,ని రంగారెడ్డి జిల్లా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు జినుకుంట్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఎస్సై శివ శంకర వరప్రసాద్,ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ప్రజలందరూ సహకరించాలని అన్నారు.చట్టం దృష్టిలో ప్రజలందరూ సమానమే అని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్,దుబ్బ మహేష్,దుబ్బ మల్లేష్,శ్రీకాంత్,గణేష్,ఎంగి రాజు,రాజు,భరత్,రాగుల నరేష్,దేవేందర్,వారణాసి గణేష్,ఆనంద్ ఎస్సీ రిజర్వేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాఆవిష్కరణ

### చంద్రదన గ్రామంలో ఘనంగా నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన అంబేద్కరీస్టులు



**తలకొండపల్లి మార్చి27(జనంసాక్షి):** నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో మంగళవారం రాత్రి పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ వాదులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూలే అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్,రాష్ట్ర ధర్మ ప్రచార నాయకులు తోకల సంజీవ్ బుద్ధిస్ట్,ప్రొఫెసర్ రామకృష్ణ,రాష్ట్ర కుల సంఘం నాయకులు మలిగి యాదయ్య,బిజెపి నాయకులు తల్లోజు ఆచారి,సిపిఎం రాములు,శ్రీనివాస్ బహదూర్,పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితకాలం సమాజంలో సమానత్వం కొరకు అస్పృశ్యత రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోశారని,ప్రపంచ దేశాలే గర్వించదగ్గ గొప్ప భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించి గొప్ప మానవతావాది అయినారు.ఈరోజు ప్రపంచమే ఆయనను అనుసరించి పరిపాలనను కొనసాగిస్తున్నాయని అన్నారు.అంబేద్కర్ అందరి వాడని కొందరివాడు కాదని ఆయన జీవితం అందరికీ ఆదర్శమని,ప్రజలందరూ ఆయనను స్మరిస్తూ ప్రతి వాడన,ప్రతి గ్రామాలలో ఆయన విగ్రహాలను నెలకొల్పాలని తెలిపారు.యువతరం అంతా కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఇస్రు రామకృష్ణ,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,కానుగుల జంగయ్య,మోహన్ రెడ్డి,అంజయ్య గుప్తా,కృష్ణ మాదిగ,బండగల చందు,మాజీ సర్పంచ్ బక్కి కుమార్,మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,కిరణ్,రామచంద్రయ్య,మాజీ సర్పంచ్ రాములు,మాజీ ఎంపిటిసి రాములు,విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు అనిల్ కుమార్,జగన్,ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** నాగోల్‌లోని ఎస్‌పిఆర్ కన్వెన్షన్‌లో మూడు రోజులుగా 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభల సందర్భంగా జరుగుతున్న పూర్ణాహుతి, హోమం జరుగుచున్న సందర్భంగా వ్యాసా శ్రమ గురుపరంపర స్వాముల స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా శ్రీ వ్యాసా శ్రమ గురుపరంపర స్వాములకు ఆలయ ధర్మకర్తలు ,పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. హోమంలో పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం నిర్వాహకులను,పూజారులను సత్కరించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ విభాగం నాయకులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# బిఎల్ఆర్‌తో కలిసి సన్నాక సమావేశం

**కాప్రా, మార్చి 27 (జనంసాక్షి) :** తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం సన్నాహక సమావేశంలో పాల్గొనేందుకు కాపుల సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ ముఖ్య నాయకులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి హాజరయ్యారు. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రావిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, ఈ సందర్భంగా కారణజన్ముడు కేసీఆర్ పాటల సీడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, సీనియర్ నాయకులు బేతాళ బాల్రాజ్, ఎస్ ఏ రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**బషీరాబాద్,మార్చి 28 (జనం సాక్షి)** ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని సత్యనారాయణ రెడ్డి బషీరాబాద్ మండల కేంద్రంలో పాత రైస్ మిల్ వద్ద కార్యకర్తల,అభిమానుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అదేవిధంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి,బుయ్యని సత్యనారాయణ రెడ్డి కి కలిపి గజమాల,శాలువతో సత్కరించి,కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు శంకరప్ప,రాము నాయక్,మాజీ సర్పంచ్ పూడూరు ప్రియాంక శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్,శ్రావణ్ కుమార్,అవస్తి రవి ప్రసాద్,శ్రీకాంత్ కౌలి,అనూప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



**అల్వాల్, మార్చి 27 (జనంసాక్షి) :** లోకసభ ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాకు చెక్కిపట్టేందుకు అల్వాల్ పట్టణ కేంద్రంలోని ఈ సేవ కూడలి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. చెక్ పోస్ట్ లవద్ద డబ్బు మద్యం అడ్డుకునేందుకు ఈ చెక్ పోస్ట్ ఆయా పోలీస్ స్టేషన్లో 24 గంటల పాటు చెక్ పోస్ట్ లు పనిచేసేలా ఏర్పాటు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో అల్వాల్ ఎస్సై జ్యోతి ,సిబ్బంది పాల్గొన్నారు

# సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన ఎదుళ్ల పాండురంగారెడ్డి

### వైస్ చైర్మన్‌గా కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 27 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా ఎదుళ్ళ పాండురంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండురంగారెడ్డిని బుధవారం 13 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోగా, వైస్ చైర్మన్ గా కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం వారికి శాలువాలతో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అందించే ఫలాలు రైతులందరికీ చేరేలా కృషి చేస్తామని, రానున్న రోజుల్లో సంఘాన్ని మొదటి స్థానంలో నడిపిస్తామని తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి, సీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు జంగారెడ్డి, విశాల్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పుల్లయ్య , పోచమ్మ, జంగయ్య, సత్తయ్య, అశోక్ సుదర్శన్ రెడ్డి, శంకర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ను గోవర్ధన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, మడుపు వెంకటేష్, కొంగరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.